# కమలిని కనిపించటం లేదు!

రాత్రి పదిగంటలవుతోంది.


క్రింది వాటాలో అలికిడవుతోంటే రామ్మూర్తికి మెళకువ వచ్చింది. నెమ్మదిగా లేచి లైటు వేశాడు. భార్య నిద్దట్లోనే అటు తిరిగి పడుకుంది. పిట్టగోడవద్దకు నడిచి క్రిందికి చూశాడు రామ్మూర్తి.

క్రింద మూడు వాటాలూ, పైన మూడు వాటాలూ కట్టి అద్దెలకు ఇచ్చిన భారీ [illegible] రామ్మూర్తి ఉండేది మధ్యవాటాలో. [illegible] వాటాల్లో చివరి వాటా గుమ్మంలో [illegible] ఆగింది.

ఆ ఇంటిముందు డెబ్భై అయి[illegible] రోడ్డుంది.

టాక్సీలోంచి దిగిన వ్యక్తి గుమ్మంలో నిలబడే పిలిచాడు. టాక్సీ వచ్చి క్రింద ఆగిన చప్పుడుకే రామ్మూర్తికి మెళకువ వచ్చింది.

పై వాటాలోంచి టాక్సీలో వచ్చిన వ్యక్తిని పరిశీలించాడు రామ్మూర్తి. అతడి తలమాత్ర




తనకి,

తన అంతరంగానికీ మధ్య

ఓ అగాధం...

ఓ శవం!

ఎం.వి.వి. సత్యనారాయణ



మే కనిపిస్తోంది. మొహం గుర్తుకు దొరకడంలేదు. తెల్లప్యాంటు మీద నీలం గడి షర్ట్ ధరించాడు. కొద్దిగా లావుపాటి శాల్తీ. అతడు వాటాలోకి వెళ్లి నిమిషంలో తిరిగివచ్చాడు. ఆ వాటాలో ప్రసాద్ ఉంటున్నాడు.

అతడి భార్య కమలిని. ఆ ఇంట్లో ఉండేది వాళ్లిద్దరే! పెళ్ళయి పదేళ్లయినా వాళ్ళకు సంతానం కలగలేదు. చివరి వాటాలోంచి కమలిని బయటికి వచ్చింది. ఇంటికి తాళం పెట్టింది. తెల్లప్యాంటూ, నీలంగడి షర్టూ శాల్తీని కొద్ది క్షణాలపాటు పరకాయించి చూసింది. అరచేతుల్లో మొహం దాచుకుని మరికొన్ని నిమిషాలు తటపటాయించి వెళ్ళి టాక్సీలో కూర్చుంది. ఆమె ప్రక్కనే అతడు కూడా కూర్చున్నాడు.

టాక్సీ కదిలింది.

రామ్మూర్తి ఆశ్చర్యపోయాడు. ప్రసాద్ నైట్ డ్యూటీకి వెళ్ళిపోయాడు. ఇంతరాత్రివేళ ప్రసాద్ ఇంటికి ఎవరు వచ్చారు. అతడి భార్య చాలా కంగారుగా ఎందుకు బయటికి వెళ్ళిపోయింది. శుభవార్తా! అశుభవార్తా! ఏం తెలిసిందామెకు!

అన్నీ ప్రశ్నలే! జవాబులేని ప్రశ్నలే!

భార్యను కుదిపాడు రామ్మూర్తి.

బద్ధకంగా కదిలింది భార్య.

''చూడు ప్రసాద్‌గారి ఇంటికి ఎవరో వచ్చారు. ఆవిడ కంగారుగా లేచి టాక్సీ ఎక్కి వెళ్ళిపోయింది. ఏంజరిగిందో ప్రసాద్‌కి నైట్ డ్యూటీలో అపకారం జరగలేదుకదా!''

''అబ్బ... నిద్రపోదురూ బాబూ మీకన్నీ సందేహాలే! ఈ వూళ్లో ప్రసాద్‌గారి బంధువులున్నారు! వాళ్లెవరైనా ఆమెను తీసుకెళ్ళి ఉంటారు!'' అన్నది రామ్మూర్తి భార్య.

రామ్మూర్తిలో ఉత్సాహం చచ్చిపోయింది.

ఆడవాళ్ళెప్పుడూ ఇంతే! వాళ్ళకు సంబంధంలేకపోతే ఎలాంటి విషయంలోనైనా ఉదాసీనంగా ఉంటారు.

రామ్మూర్తి లైటార్పి నిద్రకు పడాలని ప్రయత్నించాడు. నిద్ర ఎప్పుడు పట్టిందో అతడికి గుర్తులేదు. ఎక్కడో గందరగోళంలాంటి సంభాషణలు వినిపిస్తూంటే రామ్మూర్తికి మెళకువ వచ్చింది.

కళ్ళు మండిపోతున్నప్పటికీ లెక్క చేయకుండా లేచి పిట్టగోడవద్దకు చేరుకున్నాడు.

వాకిట్లో నేల ఈనినట్లు జనం.

కొద్దికొద్దిగా ఉదయపు కాంతి అంతటా పరచుకుంటోంది. రామ్మూర్తికి అయోమయంగా తోచింది. భార్యవైపు చూడకుండా క్రిందికి దిగి వెళ్ళాడు.

ప్రసాద్ గగ్గోలుగా అరుస్తున్నాడు.

''ఎక్కడ నా భార్య? ఏమైపోతుంది... కమలినీ... కమలినీ... ఏమిటిది ఏమైపోయావు! రాత్రి ఉన్నావు. మాత్ర నేనే అందించాను. తెల్లవారాక డ్యూటీ నుండి తిరిగి వచ్చేటప్పటికి ఏమైపోయావు కమలినీ! అయ్యో మీరెవరైనా మా ఆవిడను చూశారా? అయ్యో ఎంత కర్మవచ్చిందిరా భగవంతుడా! ఏమైపోయిందో ఒక్కరు కూడా చూడలేదన్నమాట!''

ప్రసాద్ నెత్తీనోరూ మొత్తు కుంటున్నాడు.

చూడవచ్చినవాళ్ళు రకరకాల ప్రశ్నల బాణాలు వదులుతున్నారు.

ప్రసాద్ రెండురకాల ఈతిబాధలకు గురయ్యాడు. భార్య కనిపించకుండా పోయిన బాధ ఒకవైపూ, ప్రశ్నలకు సమాధానాలివ్వలేని అశక్తత రెండోవైపూ —

జనాన్ని ఒత్తిగించుకుంటూ రామ్మూర్తి అటువెళ్ళాడు.

''మనం గదిలోకి వెళ్దాం ప్రసాద్! విడిగా మాట్లాడుకుందాం'' అన్నాడు రామ్మూర్తి.

అతడిని వెర్రిగా చూసి ప్రసాద్, ''మా ఆవిడను ఎవరైనా చూశారా అని ఇందాకట్నుంచి గోలెత్తిపోతూంటే చివరికి ఇప్పుడు నువ్వు చూశావని వచ్చావా!'' అన్నాడు.

రామ్మూర్తి అతడిని రెక్కపుచ్చుకుని లాక్కుంటూ వెళ్ళిపోతూ ''అర్థరాత్రి వేళ చూశాను. ఆమెను మీ బంధువులెవరో టాక్సీలో తీసుకెళ్ళారు'' అన్నాడు.

''అర్థరాత్రా నాన్సెన్స్. రాత్రి తొమ్మిది గంటలకు నిద్రమాత్ర వేసుకుంది. నేనే ఇచ్చాను మాత్ర! తెల్లవారే వరకూ లేవదు. అటువంటిది అర్థరాత్రి టాక్సీలో ఒంటరిగా...''

''ఒంటరిగాకాదు! ఎవరో ఒకాయనతో కలిసి...''

ప్రసాద్ గుర్రుగా అరిచి నో... మీరు ఎవరినో చూశారు. నా కమలిని అలాంటిదికాదు. మా ఇంటికి ఎవ్వరూరారు'' అన్నాడు.

''మీ బంధువుల్లో ఎవరో ఆమెను తీసుకువెళ్ళారనుకున్నాను. అంతేకాని కమలినిగారి మీద నాకెలాంటి దురభిప్రాయమూ లేదు. ఎవరో తెచ్చిన టాక్సీ ఆగివుంటే కమలినిగారు ఎక్కి కూర్చోవడం చూశాను. ఆమె ప్రక్కనే అతనెవరో కూర్చున్న తర్వాత టాక్సీ కదిలింది. తర్వాత ఏం జరిగిందో నాకు తెలియదు!''

''ఎలావుంటాడతను!'' అసహనంగా అడిగాడు ప్రసాద్.

''తెల్లప్యాంటు మీద నీలం గడి షర్ట్ ధరించాడు. కొద్దిగా లావుపాటి సార్!''

''టాక్సీలో వెళ్ళారుకదూ!''

తలూపాడు రామ్మూర్తి.

''మీరేదో దాస్తున్నారు. సారీ రామ్మూర్తీ నువ్వు కదూ చెప్పు ఏం జరిగిందో పూర్తిగా చెప్పు. ఏమీ దాచకుండా అంతా చెప్పు. ఏం చేస్తున్నావరే నాకు నా భార్యే గుర్తుకువస్తోంది. ఈరోజంతా నాకు పిచ్చెత్తినట్టుగా ఉంటుంది. ప్లీజ్ ఎవరతను! టాక్సీలో ఎందుకు వెళ్ళింది. ఆ సమయంలో మీరెలా చూడగలిగారు! అప్పుడు సమయం ఎంత అయివుంటుంది?''

''రాత్రి పదిగంటల ప్రాంతంలో!''

''అంటే... నేను డ్యూటీకి రిపోర్ట్ చేశాక అన్నమాట...!''

ప్రసాద్‌ను తేరిపార చూశాడు రామ్మూర్తి.

ప్రసాద్ పడే బాధ ఏమిటో అతడికి అర్థం కావడం లేదు. కమలిని గురించి సమాచారం అందించినందుకు తనను తప్పు పడుతున్నాడో, కమలిని మాయమైపోయినందుకు చింతిస్తున్నాడో రామ్మూర్తికి అర్థంకావడంలేదు.

''ఎవరితో కలిసి టాక్సీలో వెళ్తుంది! టాక్సీ తెచ్చి మా ఆవిడను తీసుకువెళ్ళే బంధువులు లేరు. అయినా మా బంధువులందరూ క్షేమంగానే ఉన్నారు. ఎవరికీ సహాయం వెళ్ళవలసిన అవసరంలేదే! అతడిని ఆ సమయంలోనే స్పష్టంగా చూడవలసింది! కనీసం టాక్సీ నెంబరైనా చూసి ఉండవలసింది! ఏమీ వివరాలు తెలియకుండా ఒక ఆడదాన్ని ఎలా వదిలిపెట్టేస్తారు. వచ్చినవాడు ఎవడో, ఎవరికి ఒంట్లో బాగుండలేదని హరికథ చెప్పి తీసుకెళ్ళిపోయాడో... ప్లీజ్ నీకింకా వివరాలు తెలుసుంటే చెప్పి పుణ్యం కట్టుకో రామ్మూర్తీ! ప్లీజ్...''

రామ్మూర్తి నిట్టూర్చాడు. ప్రసాద్ తన బాధలో తానున్నాడు. అతడిని తప్పు పట్టకూడదు. అసంబద్ధమైన ఆలోచనలు ప్రసాద్‌ను చుట్టుముడుతున్నాయి. తానైనా తప్పుపని చేశాడు. ప్రసాద్ భార్యను పలకరించి ఉండవలసింది.

''పోలీస్ కంప్లయింట్ ఇద్దాం!'' అన్నాడు రామ్మూర్తి.

ప్రసాద్ తెల్లబోయాడు. అంతసేపూ ప్రసాద్‌కి పోలీస్ కంప్లయింట్ ఇవ్వాలని కూడా తోచలేదు.

అప్పటికప్పుడు ఇద్దరూ బయల్దేరి పోలీస్ స్టేషన్‌కి వెళ్ళారు.

కంప్లయింట్ రాసిచ్చాడు ప్రసాద్.

రామ్మూర్తి ప్రధాన సాక్షి.

అతడిని ప్రశ్నలతో వేధిచారు పోలీసులు. అతడిని ప్రసాద్ అంతకుముందే ప్రశ్నలతో విసిగించి పారేశాడు. పోలీసులు వేధించాక ఇక అతడిలో పూర్తిగా సహనం పోయింది.

చివరికి సాక్షిగా వచ్చిన రామ్మూర్తిలో ముద్దాయి కూడా కనిపించి మాయమయ్యాడు పోలీసులకు.

ఎలా అయితేనేం రామ్మూర్తిని వదిలిపెట్టి ప్రసాద్‌ను పట్టుకున్నారు పోలీసులు.

ఇన్‌స్పెక్టరాఫ్ పోలీస్ స్వయంగా కల్పించుకుని ప్రసాద్‌ను ఇంటరాగేట్ చేయడం మొదలుపెట్టాడు.

''మీ ఇద్దరికీ పెళ్ళయి ఎంతకాలమైంది?''

అడిగాడు పో.ఇ.

''పదేళ్ళు!''

''మీకు పిల్లలున్నారా!''

''ఇంతవరకూ సంతానం కలగలేదు''

''వైద్యపరీక్షలు చేయించుకున్నారా!''

''అన్నీ అయిపోయాయి. ఫలితం కనిపించలేదు''

''అంటే మీ ఇద్దరిలోనూ తీవ్రమైన అసంతృప్తి చోటుచేసుకున్నదన్నమాట!''

తలూపాడు ప్రసాద్.

''మీ శ్రీమతి ఇప్పటికీ మిమ్మల్ని ప్రేమిస్తూనే ఉన్నారా?''

''.....'' ప్రసాద్ తలెత్తి చూశాడు. ''కమలిని నన్ను వదిలి పెట్టి వుండలేదు! మా ఇద్దరి మధ్యా ఎలాంటి ఘర్షణలూ లేవు''

''మీ శ్రీమతి రాత్రి పదిగంటలవేళలో ఎవరో ముక్కూ మొహమూ తెలియని మనిషి వెంట వెళ్ళివుండదు. ఆ వ్యక్తి మీకైనా, మీ ఇద్దరికైనా తెలిసినవారే అయివుంటారు! లేదా మీ శ్రీమతిగారికి మాత్రమే పరిచయమైన వ్యక్తి అయివుంటారు!''

ప్రసాద్ మొహంలో రంగులు మారాయి.

''సారీ మిస్టర్ ప్రసాద్! రొటీన్‌లో మేము ఇలాగే దర్యాప్తుకు దిగుతాం! బైదిబై. ఈ పట్నంలో మీ ఇంటికి వచ్చే పోయే బంధువుల చిరునామాలు ఇవ్వగలరా!''

ప్రసాద్ స్వరం హీనంగా మారిపోయింది.

''వాళ్ళందరినీ సంప్రదించాను సార్! వాళ్ళెవరూ రాత్రివేళ మా ఇంటికి రాలేదు సర్! అంతేకాదు సార్! కమలినికి పూర్తి రెస్ట్ ఇవ్వమన్నారు డాక్టర్. ఆ సంగతి మా బంధువులకు తెలిసి తమరాకపోకలు తగ్గించారు సార్!''

''షటప్ మిస్టర్ ప్రసాద్! మీరు మాకు ఇవ్వవలసింది సమాచారం మాత్రమే. మీ అభిప్రాయాలు కాదు!''

ప్రసాద్ వణికిపోయాడు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరీ అంత కటువుగా మాట్లాడతాడను


**నిజం**

కిషోర్ రెండేళ్ళుగా అందమైన సుజాతతో స్నేహం చేస్తున్నాడు. ఓ రాత్రి అతనికో కల వచ్చింది. మర్నాడు ఆ కల గురించి సుజాతతో చెప్పాడు.

''సుజా నిన్నరాత్రి నిన్ను పెళ్ళిచేసుకున్నట్లు నాకు కల వచ్చింది. దీనిఅర్థం ఏమై ఉంటుందంటావు?''

''నువ్వు మేలుకుని ఉన్నప్పటికంటే, కలల్లోనే ఎక్కువ తెలివిగా వుంటావని అర్థం. అంతే'' విసుగ్గా చెప్పింది సుజాత.

హిమజారమణ



కోలేదు. తెల్లకాగితం అయకుని చకచక రాయడం ప్రారంభించాడు.

ఈలోపుగా నోరావులించుకు చూస్తున్నాడు రామ్మూర్తి. అతడిమీదికి లంఘించాడు పోలీస్ ఇన్స్పెక్టర్.

"రాత్రి పదిగంటల వేళ మీరెందుకు క్రింది వాటావైపు చూశారు!"

"ప్రతిరోజూ మీరు ఇలాగే చూస్తూంటారా!"

"క్రింది వాటాలో ఆగివున్నది టాక్సీయా! కారా?"

"అనుమానాస్పదమైన పరిస్థితిలో ఒక ఆడదాన్ని ఒక మగవాడు టాక్సీ ఎక్కిస్తూంటే ఎదుర్కోవలసిన బాధ్యత మీకు లేదా!"

ఒక ప్రశ్నా ఒక పాడూ కాదు! రామ్మూర్తిని కొరికిపారేశారు. అప్పటికప్పుడు పోలీస్ స్టేషన్కి వచ్చి ఎందువల్ల కంప్లయింట్ ఇవ్వలేదని నిలదీశారు. కమలిని మీద రామ్మూర్తి ఎంతవరకూ కన్నువేశాడో అంచనా కట్టారు.

అంతా ఎందుకు రామ్మూర్తి ఏం చెప్పినా నమ్మారుకాదు.

టాక్సీ నెంబర్ చెప్పలేకపోవడం ఒక అనుమాన హేతువే అయింది. పోలీసులు మరలమరల టాక్సీ నెంబర్ గురించి ఒక్క అంకె అయినా చెప్పమనీ, రిజిస్ట్రేషన్ ఏ రాష్ట్రంలో గుర్తుకు తెచ్చుకోమనీ సతాయించారు.

తిరిగి ఇంటికి వచ్చేవరకూ రామ్మూర్తికి మనసు మనసులో లేదు. వాళ్ళ ఆవిడ ఇంట్లో కూడా సతాయింపు మొదలుపెట్టింది.

"మూసినవారు నోరుమూసుకుని ఊరుకోవచ్చుకదా, ఎందుకొచ్చిన రంధి! ఇప్పుడు చూడండి. అటూయిటూ చూడకుండా ఆ ప్రసాద్ పెళ్ళాన్ని మీరే మాయం చేశారంటారేమో..." అంది రామ్మూర్తి భార్య.

ప్రసాద్ తన భార్య కోసం అన్వేషణ కొనసాగిస్తున్నాడు.

మూడోనాటికి కమలిని ధరించిన చీర రైల్వేస్టేషన్ ఇవతల రోడ్డువార దొరికింది. ఆ చీరను ప్రసాద్ చేత గుర్తుపట్టించారు పోలీసులు.

చీరమీద ఫోరెన్సిక్ లాబొరేటరీలో పరిశోధనలు జరుగుతున్నాయి. ఆ నేపథ్యంలో ప్రసాద్ని మరల పోలీసులు ఇంటరాగేట్ చేశారు.

"మీకు ప్రతిరోజూ నైట్ డ్యూటీయేనా?" అడిగాడు పో.ఇ.

"అవును సర్!"

"మీ శ్రీమతిగారికి ఒంట్లో బాగుండకపోయినా మీరు రెగ్యులర్గా నైట్ డ్యూటీయే చేస్తున్నారా!"

### తెలివి

"ఇరవై మంది కలిసి ఒకగోడను పదిరోజుల్లో కట్టేస్తారనుకో! పదిహేనుమంది ఎన్ని రోజుల్లో చేస్తారు?"

"అసలు చెయ్యరు!"

"అదేమిటి?"

"ఇరవైమంది పదిరోజుల్లో గోడకట్టేసిన తర్వాత ఇంకా పదిహేనుమందికి చేసేందుకు పనేమీ వుండదుగా"

హిమజారమణ

"చెప్పానుకదా సార్ మా ఆవిడ కమలిని ప్రతిరోజూ నిద్రమాత్ర వేసుకుంటుంది సర్! పూర్తి రెస్ట్ ఇవ్వాలనే రాత్రి డ్యూటీ వేయించుకున్నాను!"

"తాను మాయమైన రాత్రి కమలిని నిద్రమాత్ర ఉపయోగించలేదా?"

"ఉపయోగించేవుంటుంది!"

"అబ్సర్డ్. బాగా ఆలోచించి చెప్పండి"

"నన్ను నైట్ డ్యూటీకి పంపించాక తాను మాత్ర వేసుకుని నిద్రకు పడుతుంది సర్! అందువల్లే నిద్రమాత్ర ఉపయోగించి వుంటుందని చెప్పగల్గుతున్నాను!"

"నిద్రమాత్ర వేసుకునే టైమ్ చెప్పగలరా!"

"రాత్రి తొమ్మిదిన్నర. సరిగ్గా నేను డ్యూటీకి బయల్దేరే టైమదే!"

"డ్యూటీకి ఎలా వెళ్తారు!"

"స్కూటర్ మీద"

"మీ ఆవిడ మాయమైన రాత్రి కూడా స్కూటర్ మీదే వెళ్ళారా!"

"వెళ్ళాను!"

"నిద్రమాత్ర వేసుకున్నట్టు మీరు చూశారా!"

"నేను ఇంట్లోంచి బయటపడ్డాక మాత్ర వేసుకుని ఉంటుంది!"

"ఆమె ఆ రాత్రి నిద్రమాత్ర ఉపయోగించలేదు"

"వ్వాట్..."

"నిద్రమాత్ర పనిచేస్తూంటే కమలిని మామూలుగా నడిచి ఎలా వెళ్లగలుగుతుంది. రాత్రి పదిగంటల వరకూ మాత్ర వేసుకుందాం వేసుకుందాం అంటూ తాత్సారం చేసివుంటుంది. అప్పటికి టాక్సీ వచ్చింది. ఆమె ప్రతిరోజూ మాత్ర వేసుకుంటూందని మీరుభావిస్తున్నారు. అంతే! ఖచ్చితంగా మీకూ తెలియదు.

ప్రసాద్ తెల్లబోయి గదిలోకి వెళ్లి మాత్రల సీసాతో తిరిగివచ్చాడు.

"నలభై మాత్రల సీసా సార్! కమలిని మాయమైన రాత్రికి సరిగ్గా పదిరోజులైంది" అంటూ మాత్రలు లెక్కపెట్టాడు ప్రసాద్.

ముప్ఫయ్ ఉన్నాయి.


"ఇంట్లో వెతకండి ప్రసాద్గారూ! ఆమె ప్రతిరోజూ మాత్రలు వాడటంలేదు"

ప్రసాద్ అయోమయంగా తలవూపి ఇంట్లోకి వెళ్ళాడు.

మాత్రల కోసం వెతుక్కున్నాడు.

అతడికి మాత్రలు దొరకలేదుకాని పోలీసులకు టాక్సీ దొరికింది. టాక్సీ డ్రైవర్ల లాగ్ పుస్తకాలు వెతుక్కుని వాళ్ళు కమలిని ప్రయాణించిన టాక్సీని పట్టుకోగలిగారు.

కమలినిని వెంట పెట్టుకుని వెళ్ళిన పురుషుడి ఆనవాళ్ళ గురించి డ్రైవర్ను ప్రశ్నించారు



పోలీసులు.

"తెల్లపాంటుమీద నీలంగడి షర్ట్ వేసుకున్నాడు సర్. గడ్డం, మీసాలు ఒత్తుగా పెరిగివున్నాయి. కళ్ళకు పెద్ద గాగుల్స్ ధరించాడు. బాగా వదులుగావున్న బట్టలు ధరించాడు సర్!"


రామ్మూర్తి వర్ణించినట్టే వుంది టాక్సీ డ్రైవర్ వర్ణించి చెప్పింది కూడా. ఎటొచ్చీ గడ్డం మీసాలు ఎక్స్ట్రాగా వచ్చిపడ్డాయి. అసలు అలాంటి పోలికలున్న వ్యక్తి ప్రసాద్ బంధువుల్లో ఎవరున్నారో ఆరా తీశాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్.

కామరాజు!

పోలీసులు దువ్వాలనుకోవాలేకాని దువ్వితే గడ్డిమేటులో సైతం పేను దొరికి తీరుతుంది. కామరాజు పోలికలకు రామ్మూర్తి వర్ణనా, డ్రైవర్ వర్ణనా సరిపోయింది. కామరాజుకు భారీ ఎత్తున వడ్డించారు పోలీసులు.

కామరాజు లబలబలాడిపోయాడు. పోలీసుల వడ్డింపుతో చావుకు రెండంగుళాల దగ్గరకు వెళ్ళి వెనక్కి చక్కా వచ్చాడు.

కమలిని మాయమైనప్పుడు కామరాజు ఒక మందు పార్టీలో తలమునకలుగా ఉన్నాడు. కాని కామరాజు తరచు రాత్రివేళలో ప్రసాద్ ఇంటికి వచ్చేవాడు. ఆరోజుమాత్రం ఎం.ఎల్.ఏ కొడుకుతోపాటు మందు పార్టీలో కామరాజు తప్పతాగి వుండటంతో కామరాజుకు బలమైన ఎలిబీ దొరికింది.



నవ్వకున్నా

"నా ప్రియురాలు నవ్వింందంటే బుగ్గలకు సొట్టలు అందంగా కన్పిస్తాయి తెల్సా?"
"సర్లే... మా బామ్మ నవ్వకపోయినా కన్పిస్తాయి. దానికేమంటావ్?!"

కె.జనార్దన్

"అయితే కమలిని ఎక్కడికి రమ్మని చెప్పి టాక్సీ పంపావు!" అడిగాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఓరకంట చూస్తూ.

** ** **

ప్రసాద్ దీనంగా తన గదిలో కూర్చున్నాడు.

రామ్మూర్తి అతడికి దగ్గరగా కూర్చుండి చూస్తున్నాడు.

"నా భార్య ఉత్తమ ఇల్లాలు! పదేళ్ళయి కాపురం చేస్తూ నన్ను అర్థం చేసుకుంది. ఒక్కసారిగా ఎలా మాయమైపోయిందో అర్థం కావడంలేదు. దుర్మార్గుడు, కామరాజు ఆ రాత్రి మా ఇంటికి వచ్చాడట! చావగొడ్తున్నారులే పోలీసులు!" అన్నాడు ప్రసాద్.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ బూట్లు టకటకలాడించుకుంటూ వచ్చి ప్రసాద్‌కి దగ్గరగా నిలబడ్డాడు.

"మిస్టర్ ప్రసాద్! మీ భార్యను మాయంచేసింది ఎవరోకాదు మీరే!" అన్నాడు.

ప్రసాద్ గుటక వేశాడు.

"కామరాజుకి మీ ఆవిడకి అక్రమ సంబంధం వుంది. ఆ సంగతి మీకు తెలుసు! అందుకే రాత్రి పదిగంటల వేళలో మీ సాక్ష్యం వదిలిపెట్టేలాగా కామరాజు వేషంలో మీ ఇంటికి మీరే వచ్చారు. మీ భార్య మీ వేషం చూసి మిమ్మల్ని పసికట్టింది. అందువల్లే తడబడుతూ టాక్సీ ఎక్కింది! మీ శ్రీమతిని ఏం చేశారు!" అరిచాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్.

".....!"

ప్రసాద్ చేతులకు బేడీలు పడ్డాయి. ●

